మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 02-08-2025 | సంపుటి : 14 | సంచిక :57 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 02-08-2025 | Volume :14 | Issue:57 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




# ప్రభుత్వం నెక్స్ట్ స్టెప్ ఇదే...

## రేవంత్‌కు చేరిన కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్..

తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు ఎప్పుడూ హాట్ టాపికే. ఈ ప్రాజెక్టులో ఎంతో అవినీతి జరిగిందని.. ఎన్నో కోట్లు చేతులు మారాయని గతంలో కాంగ్రెస్, బీజేపీలు ఆరోపించాయి. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేడిగడ్డ బ్యారేజీ కుంగడం విమర్శలకు తావివ్వడంతో పాటు ప్రాజెక్టుపై అనుమానాలు రేకెత్తించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కాళ్వేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణకు ఆదేశిచింది. దాంతో పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేపట్టింది. ఎట్టకేలకు విచారణకు పూర్తవడంతో నివేదిక ప్రభుత్వానికి చేరింది. గురువారం నివేదిక నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు కమిషన్ అందజేసింది. ఇవాళ ఈ నివేదిక సీఎం రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో అధికారులు సీఎంకు నివేదికను అందజేశారు.

ఈ క్రమంలో నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తెలిపేందుకు ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీలో నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. కమిటీ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈ నెల 4న రాష్ట్ర కేబినెట్‌కు సమర్పించనుంది. మరోవైపు మంత్రులు, సీఎస్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి.. డీపీఆర్ మొదలు.. మేడిగడ్డ కుంగడం వరకు ఎప్పుడు ఏం జరిగింది..? ఎవరు బాధ్యులు అనే విషయాలను కమిషన్ నివేదికలో పొందుపరిచినట్లు సమాచారం. ఈ క్రమంలో నివేదికపై ఏ విధంగా ముందుకెళ్లాలన్నదానిపై సీఎం రేవంత్ చర్చించారు.

దాదాపు 16 నెలల పాటు కమిషన్ విచారణ జరిపింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్ సహా మొత్తం 119 మందిని కమిషన్ విచారించింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కేబినెట్ మీటింగ్ మినిట్స్‌ను ప్రభుత్వం నుంచి తెప్పించుకుని మరీ పరిశీలించింది. ప్రధానంగా మూడు అంశాలను కమిషన్ నివేదికలో ప్రస్తావించింది. డిజైన్‌లో మార్పులు, నిర్మాణ లోపాలు, ఆర్థికపరమైన అంశాలపై నివేదిక సమర్పించింది. హైలెవల్ కమిటీ అనుమతి లేకుండా బడ్జెట్ రిలీజ్ చేసిట్లు నివేదికలో ప్రస్తావించారు. ఐఏఎస్‌లు, ఇంజినీర్ల మధ్య సమన్వయం లోపం.. క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా నాటి ప్రభుత్వ పెద్దల సంప్రదింపులు జరపడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు సమాచారం లేదని కమిషన్ స్పష్టం చేసింది. అధికారుల తప్పిదాలపై లీగల్ అంశాలతో ప్రభుత్వానికి కమిషన్ సిఫార్సు చేసింది.

## ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై
# భారత్ స్పందనిదే



న్యూఢిల్లీ: భారత్‌పై 25 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో పాటు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఆచితూచి స్పందించింది. ఆ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై చెప్పడానికి ఏమీ లేదని భారత్ పేర్కొంది. ముఖ్యమైన ఎజెండాపైనే తమ రెండు దేశాలు దృష్టి సారించాయని, అదే విధంగా రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ శుక్రవారం నాడిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భారత్-అమెరికా దేశాల భాగస్వామ్యం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొందని తెలిపారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమైన ఎజెండాపైనే తాము దృష్టి సారించామని చెప్పారు. ఈ భాగస్వామ్యం కొనసాగుతుందని విశ్వసిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సంబంధాల్లో అమెరికాతో భారత్ బలమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉందన్నారు. గత కొన్నేళ్లుగా ఇవి మరింత బలపడ్డాయని చెప్పారు.ఏ రెండు దేశాల మధ్య సంబంధాలు మూడో దేశం కోణంలో చూడకూడదని, వివిధ దేశాలతో మన సంబంధాలు వేటికవే సొంత అర్హతలు కలిగి ఉన్నాయని జైశ్వాల్ అన్నారు. భారత్-రష్యా సంబంధాలపై మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య నిలకడైన సంబంధాలు ఉన్నాయని, కాలపరీక్షకు నిలిచిన భాగస్వామ్యం తమదని చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయని, దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంతో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుని భారత్ ముందుకెళ్తుంటుందని చెప్పారు.

## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం



హైదరాబాద్, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించిన కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని చెప్పడం మంచి పరిణామమని వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పునకు అనుగుణంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా స్పీకర్ వ్యవహరించాలని కోరారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో మార్పులు చేసినా, అందులోని లోపాలను ఆసరాగా చేసుకుని విపక్ష ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తోందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ కూడా ఇదే పాపం చేసిందని మండిపడ్డారు. కాగా, కాంగ్రెస్ చేపట్టిన 'జనహిత పాదయాత్ర' జనాలను మోసం చేసే పాదయాత్ర అని రాంచందర్‌రావు విమర్శించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు, డిక్లరేషన్లు ఎంత వరకు అమలు చేశారో శ్వేతపత్రం ప్రకటించి

2లో

## కబ్జా అయిన ఇరిగేషన్ భూములను..
# స్వాధీనం చేసుకుంటాం

ఆక్రమణలకు గురైన నీటిపారుదల శాఖ భూములన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన స్వాధీనం చేసుకుంటామని ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. నీటిపారుదల శాఖ భూముల పరిరక్షణపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని గండిపేట, రాజేంద్రనగర్ మండలాల పరిధిలోని హిమాయత్‌సాగర్, కిస్మత్‌పుర, వాలంతరి, తెలంగాణ ఇంజనీరింగ్ రిసెర్చ్ ల్యాబొరేటరీ(టీజీఈఆర్ఎల్)లకు చెందిన 426.3 ఎకరాల స్థలాలు ఉండగా.. 131.31 ఎకరాలు కబ్జాకు గురైనట్లు గుర్తించామన్నారు. ఐటీఐఆర్ ఆధీనంలోని 81.26 ఎకరాల స్థలంపై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, మిగిలిన 50.13 ఎకరాలు కబ్జాకు గురైనట్టు వెల్లడించారు. ఈ భూములపై జిల్లా కోర్టులో 20 కేసులు, హైకోర్టులో మరో 2 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గాను నీటిపారుదల శాఖ, హైడ్రా, రెవెన్యూ శాఖలు ఆర్అండ్ఆర్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించామని



చెప్పారు.

## బలగం బృందానికి కేటీఆర్ అభినందనలు



హైదరాబాద్, ఆగస్ట్ 01: బలగం చిత్రంలోని 'ఊరు పల్లెటూరు' పాటకు బెస్ట్ లిరిక్స్ విభాగంలో ప్రముఖ గేయ రచయిత కాసర్ల శ్యామ్‌ను జాతీయ అవార్డు వరించింది. ఈ నేపథ్యంలో కాసర్ల శ్యామ్‌తోపాటు బలగం చిత్ర బృందానికి బీఆర్ఎస్ కార్యనిర్వాహాక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు. తెలంగాణలోని పల్లె వాసనకు పట్టం కట్టి ఆ పరిమళాలను విశ్వవ్యాప్తంగా వెదజల్లిన బలగం సినిమాకు నేషనల్ అవార్డ్ దక్కడం నాలుగు కోట్ల రాష్ట్ర ప్రజలకు ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా కేటీఆర్ అభినందించారు. దూరమవుతున్న మానవ సంబంధాలను తట్టి లేపిన గొప్ప సినిమాలోని 'ఊరు - పల్లెటూరు' పాట

2లో

## అవార్డుపై బాలయ్య రియాక్షన్



హైదరాబాద్, ఆగస్ట్ 01: 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో "భగవంత్ కేసరి" ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడంపై ఆ చిత్ర హీరో, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ శుక్రవారం హైదరాబాద్‌లో స్పందించారు. భగవంత్ కేసరి ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం నాకు అపారమైన గర్వకారణంగా ఉందన్నారు. ఈ గౌరవం మొత్తం మా చిత్ర బృందానికే చెందుతుందని ఆయన

2లో

## బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది.. మహేష్ గౌడ్ ఫైర్



వికారాబాద్ జిల్లా: బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు పెట్టిన వాటాను

2లో

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

పాదయాత్ర చేయాలన్నారు. ఇక, మాలేగావ్‌లో 2008లో జరిగిన పేలుళ్ల కేసులో కుట్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురిని ముంబై ఎన్ఐఏ కోర్టు నిర్దోషులుగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని రాంచందర్‌రావు తెలిపారు. కాగా, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి స్ఫూర్తిదాయకమని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్పీకర్ అమలు చేస్తారన్న నమ్మకం తనకు ఉందని ఒక ప్రకటనలో తెలిపారు.

# బలగం బృందానికి కేటీఆర్ అభినందనలు

కుటుంబాలను ఏకం చేయడమే కాదు మూడు తరాలను దగ్గర చేసిందని గుర్తు చేశారు. ఆ క్రమంలో "బలగం"లోని ప్రతి ఒక్క సభ్యునికి ఈ సందర్భంగా కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 2023 ఏడాదికిగాను 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను జ్యూరీ శుక్రవారం న్యూఢిల్లీలో ప్రకటించింది. టాలీవుడ్‌లోని పలు చిత్రాలకు అవార్డులు దక్కాయి. బలగం చిత్రంలో కాసర్ల శ్యామ్ రచించిన ఊరు పల్లెటూరు పాటకు ఉత్తమ గీత రచయితగా అవార్డును దక్కించుకున్నారు. అలాగే ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరిని అవార్డు వరించింది. అదే విధంగా హనుమాన్, బేబి, గాంధీతాత చెట్టు చిత్రాలు సైతం అవార్డులు పొందాయి.

# బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది.. మహేష్ గౌడ్ ఫైర్

వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. ఇవాళ(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# అవార్డుపై బాలయ్య రియాక్షన్

స్పష్టం చేశారు. ఈ కథను దర్శకుడు అనిల్ రావిపూడి అద్భుతంగా ఆవిష్కరించారని చెప్పారు. ప్రతి కళాకారుడు, సాంకేతిక నిపుణుడు, సిబ్బంది అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. భారతదేశంలోని ఇతర జాతీయ అవార్డు గ్రహీతలందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఆకాంక్షించారు.ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తివంతమైన కథలను అందించాలన్న మా తపనను మరింత బలపరుస్తోందని నందమూరి బాలకృష్ణ తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాతలు సాహు గారపాటి, హరీష్ పెద్దితోపాటు దర్శకుడు అనిల్ రావిపూడి ఎంతో కష్ట పడ్డారన్నారు. 2023 ఏడాదికి గాను 71వ ఉత్తమ చలన చిత్ర పురస్కారాలను జ్యూరీ ప్రకటించింది. మొత్తం 13 విభాగాల్లో ఈ అవార్డులను ప్రకటించింది.

# తీగల దయాకర్ తండ్రి సోమయ్యను పరామర్శించిన పల్ల సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ వారి తండ్రి తీగల సోమయ్య గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత సమస్యతో జనగాం జిల్లా కేంద్రంలోని ప్రీతి కిడ్నీ సెంటర్ లో శాస్త్ర చికిత్స జరగగా శుక్రవారం విషయం తెలుసుకున్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పల్ల సుందర్ రాం రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి సోమయ్య ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సోమయ్యను పరామర్శించిన మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రాంసింగ్, కారు పోతుల బిక్షపతి, కోతి ప్రవీణ్, వంగ అర్జున్, చింతపరుశరాములు, తునికి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజులకు కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ పూలే మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న

**నమస్తే హైదరాబాద్ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, యుపీఎస్ స్కూల్ లో , ప్రైమరీ స్కూల్ లలో, మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని, ప్రైమరీ స్కూల్ లలో, విద్యార్థిని ,విద్యార్థులు, 270 మందికి,అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న , విద్యార్థిని, విద్యార్థులకు, నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్స్, పంపిణీ చేసినట్లు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని,అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, అన్నారు

# గాంధీ భవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## ప్రజల సమస్యలపై తక్షణమే స్పందన

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట కార్యక్రమం.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఎదురుగా వచ్చి మాట్లాడిన సమయంలో, వారు ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం. అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు. ప్రజలతో కలసి ఉండటం, వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ఎవరూ భయపడకుండా, నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని యశస్విని రెడ్డి.

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గాంధీ భవన్ సిబ్బంది, మరియు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని నిర్లక్ష్యం



చేయకుండా పరిష్కారం కోసం అనుసంధానం జరగాలనే దృష్టితో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినట్టు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉన్నదన్న బలమైన సందేశాన్ని పంపినట్టు పర్యవేక్షకులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో

బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ కొడకండ్ల మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలకు 20000 వేల ఆర్థిక సాయం అందజేత



**గుండాల (నమస్తే హైదరాబాద్)** :గుండాల మండలం కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నేషనల్ ఫ్యామిలీ బెన్ఫిషర్ స్కీం కింద ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ ద్వారా 20000 ఆర్థిక సాయం కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. చేయి చేయి కలుపుదాం భారత జనతా పార్టీని బలపేతం చేద్దాం. ప్రతి పేదవాడికి ఆదుకునే పార్టీ అని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా భారతీయ జనతా పార్టీ ముందడుగు వేస్తుందని అన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకులు కార్యకర్తలు సైనికుల పోరాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి పేదవాళ్లకు మంచి స్కీమ్ పెడుతున్నారని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు. గుండాల మండలం కమిటీ ద్వారా భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియజేశారు. జరిగింది ఈ కార్యక్రమంలో.జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడ నాగయ్య బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ బుక్క చంద్రశేఖర్ వెంపటి సురేష్ మండల ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి గుండాల బూత్ అధ్యక్షులు నల్ల నరేష్ మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు భరోసా ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.30,67,000/- ముప్పై లక్షల అరవై ఏడు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను హాబాధిత కుటుంబాలకు ఎమ్యెల్యే హాఆరెకపూడి గాంధీ శుక్రవారం హాఆయన నివాసంలో హాకార్పొరేటర్ నార్నె శ్రీనివాస్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి హా ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదలకు ఆర్థిక సహాయం పొందుతున్నారని చెప్పారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు హాసంజీవ రెడ్డి,నాయి నేనీ చంద్రకాంత్ రావు, పోతుల రాజేందర్ ,ఎండి హాఇబ్రహీం, ఎల్లం నాయుడు, శ్రీధర్



రెడ్డి, రాంచందర్, భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర రావు, వెంకట్ నాయక్,పూర్ణ, వెంకటేష్, శ్రీకాంత్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోఅతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం




**ఉప్పల్, ఆగస్టు 1( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియమాకాలు చేపట్టేందుకు గాను అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా కె. విజయ్ కుమార్ ప్రత్యేక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం 2025-26 విద్యాసంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న వాణిజ్య శాస్త్రం, (01), గణిత శాస్త్రం (01), పోస్టులకు సంబంధించి అతిథి అధ్యాపకుల నియామకాలు ది 5-8-2025 నాడు ఉ.10.30 గంటల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ నందు డెమో, ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా చేపట్టనున్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు 50% మార్కులు కలిగి ఉండాలని, నెట్/సెట్/ పిహెచ్‌డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. బోధన అనుభవానికి (సరైన ధృవపత్రాలు గలవారికి) ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 4-8-2025 సాయంత్రం నాలుగు గంటల లోపు తమ పూర్తి బయోడేటాతో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ జత చేసిన అప్లికేషన్ ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ కార్యాలయంలో సమర్పించగలరు.

# "బస్తీ బాట"తో మల్లాపూర్ లో సమస్యలకు చెక్ : నెమలి అనిల్ కుమార్

## భవాని నగర్ లో రెండేళ్లుగా ఆలస్యమైన బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం -బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలు తొలగింపు



**ఉప్పల్, ఆగస్టు 1 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ భవాని నగర్ కాలనీలో కొద్దిరోజుల క్రితం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా తన దృష్టికి వచ్చిన సమస్యలో ప్రధానసమస్యగా కాలనీ కమాన్ వద్ద రెండేళ్ల ముందు శంకుస్థాపన చేసిన బాక్స్ డ్రైన్



పనులు ఇంకా మొదలుకాకపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడ్తున్న విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది,తద్వారా కార్యనిర్వాహక ఇంజనీర్ నాగేందర్ ని జులై 16న నెమలి అనిల్ కుమార్ బృందం కలిసి వినతి పత్రాన్ని అందచేసిన విషయం తెలిసిందే,వెంటనే స్పందించిన అధికారులు శుక్రవారం బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించి పనులను ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎలక్ట్రికల్ నాగరాజ్ ,భవాని నగర్ కాలనీ అడ్వైసర్ శ్రీమన్నారాయణ ,వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ , నాయకులు నెమలి సురేష్ ,సురేష్ గౌడ్ ,పైళ్ల శ్రీనివాస్ ,సురేష్ ,పవన్ ,రంజిత్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ నేడు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి

౧– రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్‌ఎస్‌ఎస్ ప్రభాకర్ పిలుపు
౧– మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం





**ఉప్పల్, ఆగస్టు 1 ( నమస్తే హైదరాబాద్ ):**ఓబీసీ మోర్చా – తెలంగాణ ఆధ్వర్యంలో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పిలుపునిచ్చారు.
కామారెడ్డి డిక్లరేషన్ – బీసీలపై కాంగ్రెస్ కపటనాటకం. రేపు జరుగనున్న ధర్నా కార్యక్రమం సన్నాహక సమావేశం శుక్రవారం మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ పరిధిలో నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిధిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు . ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ
బీసీ రిజర్వేషన్లో పూర్తి 42% బీసీలకే చెందాలని, బీసీ జాబితాలో ఉన్న 10% ముస్లిం రిజర్వేషన్ తొలగించాలని, బీసీ సంఘాలతో బాటు ప్రతి మండలం/డివిజన్ నుండి 25 సంఖ్యకు తగ్గకుండా బిజెపి కార్యకర్తలు తరలివచ్చి ధర్నా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, పూసల బ్రహ్మాచారి, మహంకాళి లక్ష్మణ్,అంబటి వెంకటాచాలం,బొమ్మగాని రఘుపతి గౌడ్ ,మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు , తాళ్ల బాలకృష్ణ, అంజయ్య పటేల్, బొల్లం చంద్రమౌళి, పాదం వెంకటేష్,వేముల తిరుపతయ్య, అల్కాపురి సురేష్, ఆనంద్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్,నాదం,పుప్పాల వెంకటేష్, సంఘీ స్వామి యాదవ్, నాదం, రామ్ ప్రదీప్, బిజెపి సీనియర్ నాయకులు, ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్ లకు చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో భారీగా చేరికలు....

పలు పార్టీల నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ సభ్యత్వ స్వీకరణ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వయంగా పార్టీ సభ్యత్వం స్వీకరిస్తున్నారని రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్, హనుమంత్ ల ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ కు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అందిస్తున్న ప్రజాపాలనను మెచ్చి ప్రజలు స్వయంగా పార్టీలో చేరుతున్నారన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా చేరడం చూస్తేనే అర్థమవుతుంది ప్రభుత్వ పని తీరు అన్నారు. భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్ర రాజు, హనుమంతు, శ్రీనివాస్, భీమ్ రాజ్, నవీన్, విజయ్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లేపాక సంపత్ నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



**ధర్మసాగర్ ( నమస్తే హైదరాబాద్) :** ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు బోల్లేపాక సంపత్ ఇటీవల శస్త్ర చికిత్స జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉండగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్తితి తెలుసుకొని వైద్య పరమైన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

## పలు రకాల విజ్ఞాన నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులు





**ఉప్పల్, ఆగస్టు 1 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల విజ్ఞాన నమూనాలను ప్రదర్శించారు. వీటిని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తిలకించారు. విజ్ఞానాన్ని పంచే విధంగా విభిన్నమైన ఆకృతులను తయారు చేసి విద్యార్థులు అబ్బురపరిచారు. మ్యాచ్, సోషల్ ఇంగ్లీష్, సైన్స్, తదితర అంశాల్లో నమూనాలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ త్రిసా ఉపాధ్యాయులు పల్లవి, శ్రీవాణి, మాధవి , తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కు ను పంపిణీ చేసిన ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, ఆగస్టు 1( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో హబ్సిగూడ డివిజన్ వాసవి నగర్ స్ట్రీట్ నెంబర్ –5 కు చెందిన భాస్కర్, కవిత కు ఆస్పత్రి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిది ద్వారా రూ 60,000/ మంజూరయ్యాయి. మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ శుక్రవారం భాస్కర్ కు అందజేశారు. ఈ సందర్బంగా భాస్కర్ మాట్లాడుతూ మాకు సహాయం చేసిన పరమేశ్వర్ రెడ్డి , ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేవెళ్లి కిషోర్ లకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరంగా మారిందని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సకాలంలో చెక్కులు అందజేస్తున్న ముఖ్యమంత్రి కి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కళాకారుల నృత్యాల మధ్య.. ఫలహార బండి ఊరేగింపు


౧–ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాలు





**ఉప్పల్, ఆగస్టు 1 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా జరిగింది.
మహంకాళి బోనాలను పురస్కరించుకొని గురువారం ఉప్పల్ లో ఎంపీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజయవాడ నుండి వచ్చిన కళాకారులు పలు దేవతా మూర్తుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదే కాకుండా కాశీ నుండి వచ్చిన అఘోరాలతో ప్రత్యేక సందడి నెలకొంది.
ఫలహారం బండి ఊరేగింపు, దేవతామూర్తుల వేషాధారణతో కళాకారుల ప్రదర్శనలతో ఉప్పల్ లోని వీధులు, ప్రధాన రహదారులపై సందడి వాతావరణం ఏర్పడింది.

# జె ఎన్ ఎస్ స్టేడియంలో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తరగతుల వసతులను ఎమ్మెల్యేలు నాయిని కడియం, కలెక్టర్, కమిషనర్, మేయర్ తో కలిసి పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు....





**నమస్తే హైదరాబాద్ :** హనుమకొండ జిల్లా లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తరగతుల వసతులను శుక్రవారం రోజున సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చౌహాన్ బాజ్ పాయ్ లతో కలిసి పరిశీలించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....ఈ సందర్భంగా మున్సిపల్, స్పోర్ట్స్ శాఖల అధికారులతో కలిసి స్టేడియంలో ఉన్న బాలుర,బాలికల వసతి గృహాలను పరిశీలించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ లో ని హకీంపేట లో మాత్రమే ఉన్నదని అంతే హంగులతో కూడిన రెండో క్రీడా పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్న క్రమంలో స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ కలిసి ముందుకు వెళ్తామని అన్నారు. మొదటి దఫా క్రీడా పాఠశాల తరగతుల ఏర్పాటుకు విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు, వసతుల పట్ల కచ్చితమైన ప్రణాళికల్ని అమలు చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాను రెండో రాజధానిగా చేయాలని ఈ స్టేడియానికి దగ్గర్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్కు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.....

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమెన్స్ వింగ్ ఉప్పల్ సెక్రటరీ గా బి. శోభారాణి నియామకం



**ఉప్పల్, ఆగస్టు 1 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమెన్స్ వింగ్ ఉప్పల్ సెక్రటరీ గా బి. శోభారాణిని నియమించినట్టు సంస్థ చైర్మన్ మాధవ్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఉమెన్స్ ఉప్పల్ సెక్రెటరీ బి. శోభారాణి మాట్లాడుతూ

" నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ , నా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తాన ని తెలిపారు. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందిస్తామని స్పష్టం చేశారు. నా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుందని వారు అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన శోభారాణికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపీ పార్టీలో చేరికలు.




**నమస్తే హైదరాబాద్ :** ముల్కలపేట గ్రామానికి చెందిన రంగు శంకర్ గౌడ్, రంగు బాపు గౌడ్, ఎల్కరి రవి , బీజేపీ పార్టీలో చేరారు, వీరికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్లు మరియు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడి రమేష్ గార్లు పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో, బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్,

మండల ప్రధాన కార్యదర్శులు ఎనుముల వెంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మడే శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, నౌనూరి రమేష్ గౌడ్, నగోష పోచన్న, బిజేవైఎం అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్, జుమ్మిడే వెంకటేష్, బీజేపీ నాయకులు కొప్పుల మధునయ్య, సీపెల్లి కిషోర్, కోయిల స్వామి, కుబిడే అంజన్న, గొండే రాజన్న, కొత్తూరి పోచయ్య, మడే సమ్మయ్య, ఎల్కరి శేఖర్, ఎల్కరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో వ్యాన్ యాక్సిడెంట్

## వందేమాతరం టీం ఉచిత అంబులెన్స్ ద్వారా తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చడం జరిగింది



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం, బొంతలపల్లి మరియు కందుకూరు సరిహద్దుల్లో ఆటో మరియు వ్యాను యాక్సిడెంట్ అయిన విషయం మా వందేమాతరం టీం కి కాల్ చేయగా వెంటనే స్పందించి తనకల్లు గవర్నమెంట్ హాస్పిటల్ కి చేర్చడం జరిగింది.. వీరిలో చిన్న రమణప్ప 60 సంవత్సరాలు వయసు ఇతనికి తల మరియు కాళ్లు తీవ్రంగా గాయపడ్డాయి మరో ఇద్దరు మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి

## వేమనపల్లి మండల సమాఖ్య కు నూతన APM గా ప్రవీణ్



**నమస్తే హైదరాబాద్ :** ఐకేపీ వేమనపల్లి మండల సమాఖ్య ఏపిఎమ్ ప్రవీణ్ కు ఎమ్ ఎస్,కార్యదర్శి ఇప్ప శ్యామల ఆధ్వర్యంలో శాలువాతో కప్పి ఆహ్వానించడం జరిగింది , ఈ కార్యక్రమంలో శివరాం .రాజారాం.శ్రీధర్. ఎమ్ ఎస్ ఆపరేటర్ బాపు , హమీద్.వెంకటి.రశీదు.సత్యం. తిరుపతి. ముత్యాలు.రమాదేవి.అనిల్ పాల్గొనడం జరిగింది

# గాంధీ భవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనీ

### గాంధీ భవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనీ ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి









**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట కార్యక్రమం.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఎదురుగా వచ్చి మాట్లాడిన సమయంలో, వారు ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం. అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు. ప్రజలతో కలసి ఉండటం, వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ఎవరూ భయపడకుండా, నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని యశస్విని రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాంధీ భవన్ సిబ్బంది, మరియు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారం కోసం అనుసంధానం జరగాలనే దృష్టితో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు..ఈ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినట్టు, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉన్నదన్న బలమైన సందేశాన్ని పంపినట్టు పర్యవేక్షకులు అభిప్రాయపడ్డారు..

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ...







**నమస్తే హైదరాబాద్ :** -గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామానికి చెందిన పోలేపల్లి యాదమ్మ అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...


అనంతరం అదే గ్రామానికి చెందిన నందిపాక కుమారస్వామి, నందిపాక రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...

తదనంతరం గ్రామం లోని పలు సమస్యలు ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి త్వరతిగతన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు....

ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అయ్యల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాట్ల విష్ణు యాదవ్, పోలేపాక అశోక్, నందిపాక భాస్కర్, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు....





**నమస్తే హైదరాబాద్ :**హన్మకొండ హంటర్ రోడ్డు ఢీ - కన్వెన్షన్ హాల్ నందు మాజీ తెలంగాణా నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోలా రాజేష్ గౌడ్ కుమారుడు రేవంత్ గౌడ్ - నందిని ల వివాహపు విందు కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పోలేపల్లి బుచ్చిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతే మండల కేంద్రంలో రైతు వేదిక నందు మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి చేతులమీదుగా కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పది సంవత్సరాల నుండి పేదవారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వ కుండా కాలయాపన చేసినదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్క పేద బడుగు బలహీన వర్గాలకు పట్టెడు అన్నం పెట్టాలని ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఈ దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఒక మహత్తరమైన సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి ఇప్పటికే తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తున్నామని వారు తెలిపారు. ఇప్పుడు ఇస్తున్న రేషన్ కార్డులకు కూడా త్వరలో సన్న బియ్యం పంపిణీ చేస్తామని, ఒకవేళ వేళ్ళ ఇప్పుడు రేషన్ కార్డు రానివారు ఎవరైనా ఉంటే తగిన ఆధారాలతో తిరిగి దరఖాస్తు చేసి కొత్త రేషన్ కార్డు పొందగలరని ఇది నిరంతర ప్రక్రియ అని వారు అన్నారు. కార్యక్రమంలో మోతే మండలంలో గల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రాజకీయ ప్రముఖులు, వివిధ హోదాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ప్రకటనలు మాని వాస్తవాలు తెలుసుకోండి

విమర్శలు తప్ప వాస్తవాలను తెలుసుకోరా...?
ఫోటోలకు ఫోజులిచ్చే సంస్కృతి బిజెపిది
పత్రికల్లో కనిపించేందుకు పనికిరాని ప్రకటనలు
చెరువులు నెర్రలు బాసిందెక్కడో చూపిస్తారా...?
రాజకీయ విమర్శలకు రైతులను వాడుకోవడం సిగ్గుచేటు
మీరు చెప్పేది నిజమైతే క్షేత్రస్థాయిలో నిరూపిస్తారా...?
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



**నమస్తే హైదరాబాద్ :** ఫోటోలకు ఫోజులిచ్చి రాజకీయాలు చేసే చరిత్ర బీజేపీ ది మాత్రమేనని ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడుతున్న ప్రజాపాలనది కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ బిజెపి నేతలు రాష్ట్రంలో రైతులకు కేంద్రం నుండి రావాల్సిన ఎరువులు సకాలంలో తెప్పించడంలో ఎలాంటి కృషి చేయకపోగా రాష్ట్రంలో రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీపై పనికిరాని ప్రకటనలు చేస్తూ రాక్షసానందం పొందడం సిగ్గుచేటని సత్యనారాయణ అన్నారు. బిజెపి నేతలు నాలుగు గోడలకే పరిమితమై కేవలం పత్రికల్లో కనిపించడానికి ప్రజల్లో వారి పేర్లు మర్చిపోకుండా ఉండడానికి సత్య దూరమైన ప్రకటనలు చేయడం వారికి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. అబద్దాల పునాదులపై అధికారం చలాయిస్తున్న బిజెపి వారి ఆధ్వర్యంలో కార్యకర్తలుగా ఉన్న వ్యక్తులు సైతం అదే అబద్దాలను ఆయుధాలుగా చేసుకొని కేవలం వారి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే నాగరాజు పై చిల్లర విమర్శలు చేయడం తగదని అన్నారు.

రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అవసరాలకు నీళ్లు లేవని, నీళ్లు లేక చెరువులు నెర్రలు బారుతున్నాయని విమర్శలు చేస్తూ వాస్తవిక విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా అధికార పార్టీకి ఎలాగైనా ప్రజల్లో చెడ్డపేరు తేవాలనే ఉద్దేశంతో చేసిన ప్రకటనలే తప్ప నియోజకవర్గంలో ఏ మండలంలో ఏ గ్రామంలో నేటికీ రైతులకు వ్యవసాయ అవసరాలకు గాని మంచినీటి అవసరాలకు గాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. బిజెపి నేతలకు ఎక్కడైనా నిజంగా నీరు లేక చెరువులు నెలలు బారినట్లయితే వారి ప్రకటనలో వాస్తవం ఉంటే తక్షణమే ప్రజాక్షేత్రంలో చర్చపెట్టి ఆ చెరువుల వివరాలు మాకు అందిస్తే తక్షణమే ఎమ్మెల్యేతో చర్చించి నీళ్లు లేని చోట నీటిని అందించి ఆ చెరువు నింపడానికి కృషి చేస్తామని వాస్తవిక అంశాలను సూచించి ప్రతిపక్ష పాత్రను పోషించాలి తప్ప సత్య దూరమైన ప్రకటనలు చేసి ప్రజల్లో చులకన కాకూడదని నీచ రాజకీయాలు మానుకోవాలని ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న గౌడ్, బిజెపి నేతలకు సూచించారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిత్యం ప్రజల్లో ఉంటూ అడుగడుగున ప్రజల మన్ననలు పొందుతున్న వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పై విమర్శలు చేసే ముందు ప్రతిపక్ష నాయకులు ఎవరైనా ఒకటికి పది సార్లు వాస్తవ విషయాలను పరిశీలించుకుని విమర్శ చేసే ముందు వారే ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, కీమా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు...

ఆటో కార్మిక సోదరులకు అండగా ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తా...
ఆటో కార్మికుల కార్పొరేషన్ మరియు వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు..
ఆటో కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు, తాడు అధ్యక్షుడు రవికుమార్...









**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధి లోని చింతగట్టు క్రాస్ రోడ్డు వద్ద న్యూ కాకతీయ ఆటో యూనియన్ చింతగట్టు, మునిపల్లె, సుభాస్ నగర్ గ్రామాల ఆటో కార్మికులకు కాంగ్రెస్ నాయకులు ఏరుకొండ శ్రీనివాస్ ఆటో కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, తాడు అధ్యక్షుడు గుడిమళ్ళ రవి కుమార్.... తొలుత ఆటో కార్మిక సోదరులు ఎమ్మెల్యే నాగరాజుకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా యూనియన్ వారు ఏర్పాటు చేసిన ఆటో ర్యాలీలో స్వయంగా ఆటో నడిపి ప్రారంభించారు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:- ...

ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గత ప్రభుత్వం ఆటో కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తా అని హామీలకే పరిమితమైందన్నారు కానీ నేడు ప్రజాప్రబుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో కార్మిక సోదరులకు 12,000 ఇచ్చే విధంగా సన్నహాకాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. నాడు సాధనకై ఉద్యమం నిర్వహించి ఆటోలు బంద్ చేసి సకలజనుల సమ్మెలో భాగస్వాములవుతూ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో తమ వంతు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరియు హసన్పర్తి మండల కేంద్రంలో ఆటో కార్మిక సోదరులు ఎక్కువ స్థాయిలో ఉన్నారు. వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారూ. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో వారికి కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తాననీ ఈ సందర్భంగా ఆటో కార్మికులకు హామీ ఇచ్చారు..గత 10సం. రాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు ఆటో కార్మికులను పట్టించుకోకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉచిత బస్ ప్రయాణం పెట్టీ ఆటో కార్మికుల పొట్టగొట్టారని ఆటో కార్మిక సోదరులను రెచ్చ కొడుతూ వారి రాజకీయ పబ్బం కోసం ఆటో కార్మికులను వాడుకుంటున్నారన్నారు. కావున ఆటో కార్మిక సంఘాలు కార్మికులు మాయమాటలను నమ్మోద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు....ఈ కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాం రెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సి ఆర్ పల్లిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం




**నమస్తే హైదరాబాద్ :** తనకల్లు మండలం సి ఆర్ పల్లి గ్రామం నందు మక్బూల్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కియారు కోడు పేరుతో సూపర్ సిక్స్ అనే హామీలు ఇచ్చి ప్రజలను నట్టేట ముంచారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా మంచి ప్రభుత్వమని ప్రచారం చేసుకున్నారు సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకపోవడంలో మంచి ప్రభుత్వమా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం మంచి ప్రభుత్వమా ఈ ప్రభుత్వ తప్పిదాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాల్లో గడప గడపలో ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాన్ని ప్రచారం చేస్తాం అని తెలియజేశారు గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీలు 90 శాతం నెరవేర్చిన ఘనత కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుంది మోసపూరిత హామీలతో రైతాంగానికి ఒక ఖరీఫ్ పూర్తయి రెండో ఖరీఫ్ పూర్తి అవుతున్న రైతులకు ఇస్తానన్న 20 వేల రూపాయలు ఇంతవరకు రైతులకు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం రైతులు గత సంవత్సరం ఈ సంవత్సరం సరైన వానలు లేక వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతున్న కనీసం ఈ ప్రభుత్వానికి కనికరం లేదు ప్రజలు అడుగుతున్నారు సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలి అని డిమాండ్ చేశారుతెలిపారుఈ కార్యక్రమంలో

సర్పంచ్ కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి. ప్రేమానందరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, వై ఎస్ శంకర్ రెడ్డి, రవి, సిద్ధరామరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, నారాయణరెడ్డి, చంద్రారెడ్డి, వై విష్ణువర్ధన్ రెడ్డి, బి హరినాథ్ రెడ్డి, పి రమణారెడ్డి, సుగు రాజశేఖర్, శంకర, హనుమంత రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, సోము,సురేష్, వెంకటరమణ, ప్రతాప్ రెడ్డి,సుబ్బిరెడ్డి, సిద్ధరామిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నరసింహారెడ్డి, నాగేంద్ర, జస్వంత్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, అల్లావుద్దీన్, ప్రతాప్, సంజీవరెడ్డి, కరే నరేంద్ర, దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, ఇక్బాల్, రెడ్డి పీరా, బీరప్ప,మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి, పూల శంకర, మండల కో కన్వీనర్ ముస్తఫా , అబ్దుల్ రసూల్,గోరంట్ల , ఇక్బాల్, , ఎస్ అమీర్,కె తహీర్,

రెడ్డి పీరా, బాబు, గౌస్ పీరా, రమేష్ నాయక్, రమణ, రెడ్డిప్ప రెడ్డి, ఖాదర్ వలీ, డి.కొండయ్య,షబ్బీర్, నరసింహులు, వెంకటరమణ, గొర్ల జనార్ధన్ రెడ్డి, బయ్యా రెడ్డి, , లక్ష్మిరెడ్డి, సూర్యనారాయణ, , దేశాయ్ సంజీవరెడ్డి, హరినాథ్ రెడ్డి,బి ఎస్ నిజాం ,బి ఎస్ ఖాలం, భారీ సంఖ్యలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..



**నమస్తే హైదరాబాద్ :** –హన్మకొండ జిల్లా హంటర్ రోడ్డు శాయంపేట లోని టీ వీ ఆర్ గార్డెన్స్ నందు పర్వతగిరి మండల ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ కుమారుడు హనుమవిరాజ్ – రమ్య ల వివాహ విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు... ఎమ్మెల్యే నాగరాజు వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం.. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :**,భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమకు ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా 714 వితంతు పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో భర్త పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన తరువాత భార్యలకు ఇచ్చే వితంతువు పెన్షన్ లకు కూడా ఇవ్వలేదని, కానీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారథ్యంలోని ప్రభుత్వం వచ్చాక భర్త చనిపోయిన నెలరోజుల లోపే తిరిగి పెన్షన్ అందిస్తున్నామని చెప్పుకోవడానికి ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ హామీని పూర్తిగా అమలు చేయలేదని కానీ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ హామీలలో 90 శాతం హామీలను నెరవేర్చామని చెప్పారు. గత ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంబటే వృద్ధులకు 3వేల రూపాయల పెన్షన్ ఇస్తానని చెప్పి మాట తప్పిన జగన్మోహన్ రెడ్డి సంవత్సరానికి ?250 మాత్రమే పెంచి 5 సంవత్సరాలలో పెన్షన్ 3వేల రూపాయలు చేశారని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంబటే వృద్ధులకు వితంతువులకు 4వేలు, వికలాంగులకు 6వేలు, శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలను అందించడం జరుగుతుందని తెలియజేశారు.



## శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ ,పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలు స్వామి వారిని దర్శించుకొని అనంతరం దేవాలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానదేంద్ర స్వామిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి , మిరియాల రాఘవ రావు, సుభాష్, సుప్రజ ప్రవీణ్, ఉరిటీ వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్)**:ఆల్విన్ కాలనీ124 డివిజన్ పరిధిలోని శంషిగుడా లో నివసించే మంగలి శంకర్(54) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డి వి.జి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కాసాని శంకర్, మల్లేష్, ఫారూఖ్, శివ, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## సొంత ఖర్చులతో పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను పెట్టిన వేణుగోపాల్ రెడ్డి దంపతులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన వంగాల వేణుగోపాల్ రెడ్డి సరళ రెడ్డి దంపతులు గత కొద్ది రోజుల క్రితం వారి మనవడు పుట్టినరోజు సందర్భంగా తన సొంత ఖర్చులతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పిల్లలకు వాటర్ బాటిల్స్ బహుమతులుగా అందజేశారు. అలాగే వారు ఇచ్చిన మాట ప్రకారం మినరల్ వాటర్ ప్లాంట్ పెడతానని వెంటనే 50,000 రూపాయలు పెట్టుబడితో శుక్రవారం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను అభినందించిన, స్కూల్ హెచ్ఎం సుచిత్ర ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ గౌడ్, కత్తుల సోమిరెడ్డి,వడ్లకొండ పద్మయ, కొండ చిన్న మల్లారెడ్డి, కొమ్ము రాములు, దాస గాని బిక్షపతి, బుచ్చిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు,పాల్గొన్నారు,

## అత్యంత పవిత్రమైన మక్కాకు వెళ్తున్న జర్నలిస్టు సిరాజ్ ను సన్మానించిన... ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు......

**నమస్తే హైదరాబాద్,** కల్వకుర్తి పట్టణానికి చెందిన రిపోర్టర్ సిరాజ్ ఈనెల 26 తేదీన తన సోదరుడితో కలిసి మక్కా ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా కల్వకుర్తి జర్నలిస్టు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మక్కాయాత్ర ముగించుకొని ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ లో ఘనంగా ఫలహార బండ్ల ఊరేగింపు

## – పాల్గొన్న జెక్కిడి శివసేన రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్





**( నమస్తే హైదరాబాద్ ):** హబ్సిగూడ డివిజన్ లో ఆషాడ బోనాల ఉత్సవాలలో పలారం బండి ఊరేగింపు లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లిజెక్కిడి శివ చరణ్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శామ్ (పండు) తదితరులు హబ్సిగూడ డివిజన్ లోని రామ్ రెడ్డి నగర్,వాసవినగర్,-4 వాసవినగర్ - 2, కామాక్షిపురం, శ్రీనివాసపురం ఇతర ప్రాంతాల్లో జరిగిన పలహార బండి ఊరేగింపు లో పాల్గొన్నారు.

## మేడిపల్లి భగత్ సింగ్ నగర్ లో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్)**:మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో మేడిపల్లి భగత్ సింగ్ నగర్ కాలనీలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త పర్యటించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్, మేడిపల్లి మండల తహసీల్దార్ హసీనా తో కలిసి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారితో మాట్లాడారు.ప్రభుత్వం వారికి సర్వేనెంబర్= 48, 5 ఎకరాల స్థలంలో వేసినటువంటి గుడిసె వాసులకు జీ ప్లస్ టూ ప్రకారం ఇండ్లు నిర్మించి మోడరన్ కాలనీ గా తీర్చిదిద్దానున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు. కానీ అక్కడ నివాసులు ఆవిధంగా నిర్మాణానికి ఒప్పుకోలేదు. తమకు 60 గజాలు పట్టా ఇచ్చి, అందులో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తమకు అదిశగా తమకు ప్రభుత్వం నుండి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నివాసులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. మీ ప్రతిపాదనను ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపి అక్కడినుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి బి బాలరాజ్ కాలనీవాసులు నాగరాజు ఇస్తారి సోమరాజు సిహెచ్ మాధవి మహాలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారి దివ్య,ఎస్సై సృజన్ కుమార్







**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి బి దివ్య,స్థానిక ఎస్సై సృజన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దివ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి డీలరు పివో వైస్ మిషన్ ద్వారా ఎరువులను అమ్మాలన్నారు. లైసెన్స్ స్టాక్ బోర్డు ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు. విత్తన అమ్మకాలను రైతు వారిగా రిజిస్టర్ లో పొందుపరచాలని సూచించారు. ఏ డీలర్ అయిన ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎరువులు పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. వారితోపాటు ఏఈఓ సాగర్, కానిస్టేబుల్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం పలు డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి శుక్రవారం కెపిహెచ్బి మరియు ఫతేనగర్ డివిజన్ లలో పర్యటించారు.ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని కూకట్ పల్లి లో ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లై ఓవర్లు,అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమాలను చేపట్టామని అయినా కూడా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లై ఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేయడానికి ఇందులో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, మరియు కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు పరిశీలన, అలాగే జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం మరియు కూకట్ పల్లివై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మరియు అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు. అనంతరం ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానికి నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, పండాల సతీష్ గౌడ్,స్ చిన్నారెడ్డి, ఈ ఈ రమేష్, డి ఈ శంకర్, ఏ ఈ రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు సూచించారు.శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ, సాయి నగర్ కాలనీలలో ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి ఎమ్మెల్యే గాంధీ పర్యటించారు. సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుడ్తూ గత రెండు మూడు రోజులుగా అన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వారు తెలియజేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వర్షం వల్ల తడిసిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలను తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంట్లో ఉండే విద్యుత్ పరికరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వయోవృద్ధులు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# గుడిబండ గ్రామంలో ఉద్రిక్తత



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.
మాజీ ఎంపీపీ కవితా రెడ్డి తమ స్థలాలను ఆక్రమించిందని గ్రామస్తులు ఆందోళనకు దిగారు.
కోర్టు స్టే ఆర్డర్ ను కూడా మాజీ ఎంపీపీ లెక్క చేయడం లేదని ఆరోపిస్తున్నారు.
ఆగ్రహంతో ఆందోళన కారులు కవిత ఇంటి గేటు తాళాలు పగలగొట్టారు.
ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివాదం సద్దుమణిగించే%శీ%దుకు యత్నించారు.
దాంతో ఆందోళనకారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.
తమ ఆక్రమించిన స్థలాలను ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన ఉధృతం చేస్తున్నారు.
కాగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎంపీపీ కవిత షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి.
అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని భూ కబ్జాలకు పాల్పడిందని కవితపై విమర్శలు వచ్చాయి.
తాజాగా కవిత వ్యవహారం గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది.

# నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానించాలి

## -ఒంగోలు ఎంపీమాగుంట శ్రీనివాసిలురెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలసి ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలోన కొప్పోలు రోడ్డులోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును డిల్లీలోని సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయవలసినదిగా లేఖద్వారా కోరారు. తమ నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయడానికి కావలసిన అన్ని సదుపాయాలు ప్రకాశం జిల్లా మొత్తంలో తమ స్కూలుకే ఉన్నవని, తమ విద్యార్థుల ఉపయోగార్థం రక్షణ శాఖ ఆద్వర్యంలోని సైనిక్ స్కూలు సొసైటీలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం క్రింద తమ స్కూలును 2026-27 సంవత్సరానికి సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయవలసినదిగా సదరు స్కూలు చైర్మన్, డా. కె. మురళీధర్ రెడ్డి కోరినదానిపై, మాగుంట శ్రీనివాసులు రెడ్డి రాజ్ నాథ్ సింగ్ ని కలసి సదరు స్కూలుకు అన్ని అర్హతలు ఉన్నవని తెలిపి, సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేసినయెడల, ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు నావీ ఆర్మీలో ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉండునని, కనుక అనుసంధానం చేయవలసినదిగా లిఖిత పూర్వకంగా కోరారు.కేంద్ర మంత్రిసానుకూలంగా స్పందించి సదరు స్కూలును



సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయుటకు చర్యలు తీసుకుంటానని మాగుంట శ్రీనివాసులురెడ్డికి తెలియజేశారు.





**నమస్తే హైదరాబాద్ :** 100 సంవత్సరాల ప్రయాణంలో సిపిఐ ఎన్నో పోరాట విజయాలు సాధించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య అన్నారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ నాలుగవ మహాసభ శుక్రవారం కందుకూరులో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అధికారం కోసం వెంపర్లాడకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీలేనని వెంకయ్య తెలిపారు. కమ్యూనిజానికి కాలం చెల్లిందని కారుకూతలు కూసే ఊహనా నాయకులు ప్రజలను వంచించటమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే చరిత్ర ఒక్క సీపీఐ కి మాత్రమే ఉందని చెప్పారు. కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ కొన్ని పార్టీలు దిగజారుడు రాజకీయం చేస్తున్నాయని అన్నారు. ముందెన్నడూ లేని విధంగా ప్రధానమంత్రి మోడీ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని అన్నారు. 11 సంవత్సరాల పాలనలో 110 లక్షల కోట్ల అప్పు చేసిన అప్పుల వీరుడుగా గణతికెక్కారని ఆయన అన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఆయన ఏజెంట్ గిరి చేస్తున్నారని అన్నారు. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్న రీతిలో రాష్ట్రంలో కూటమిపాలన ఉందని విమర్శించారు. బాబు ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ జగన్ పాలన బాబు పాలన రెండు ఒకే తానులో ముక్కలేనన్నారు. ప్రజా వ్యతిరేక పాలనలో ఇద్దరు ఘనులేనన్నారు. బాబు నిరుద్యోగ భృతి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించిన బాబు లోకేష్ ఈనాడు ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. రామాయపట్నం పోర్టు సాధన సోమశిల ఉత్తర కాలువ నిర్మాణం సిపిఐ పోరాట ఫలితమేనని అంకయ్య అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ పి4 పథకంతో బాబు ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంపై జగన్ కి నమ్మకం లేదని అన్నారు. కరేడు భూములు 8500 ఎకరాలు ఇండోసోల్ కంపెనీకి ఇవ్వడం ప్రభుత్వ ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కరేడు భూములు ఇచ్చేందుకు రైతులు అంగీకరించడం లేదంటూ గ్రామసభలో ఏకగ్రీవంగా తెగేసి చెప్పిన తీర్మానం అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో తీర్మానం చేశారు. సభ ప్రారంభంలో సిపిఐ సీనియర్ నాయకులు డి ఆదినారాయణ జండా ఎగరవేశారు. సభ ప్రారంభంలో మృతవీరులకు సంతాపం తెలిపారు. సభకి అధ్యక్ష వర్గంగా పి బాలకోటయ్య వై ఆనందమోహన్ బొజ్జ చంద్రమోహన్ లు వ్యవహరించారు. సభలో ఎస్టియు రాష్ట్ర మాజీ నాయకులు ఆదినారాయణ కావలి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి నాగరాజు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కాకుమాను రవణమ్మ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు మెండ శైలజ ఓలేటి కల్పన ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ దుర్గాప్రసాద్ దాసరి వెంకట్రావు సిపిఐ నాయకులు షేక్ హుస్సేన్ ఎన్ నరసయ్య ఎన్ రామారావు ఏఐటియుసి అధ్యక్షులు కే మురళి పి కోటేశ్వరరావు ఎం లక్ష్మీనారాయణ బి బాల బ్రహ్మాచారి ఉప్పుటూరి మాధవరావు కే రామూర్తి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సిపిఐ కార్యాలయం నుండి పామూరు బస్టాండ్ మహాసభ ప్రాంగణం వరకు డప్పులతో ప్రదర్శన జరిగింది.

# రఘు కి ఘన సన్మానం



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ విద్యుత్ నియంత్ర మండలి కమిషన్ సభ్యులు కే రఘు కి హైదరాబాదులోని విద్యుత్ భవన్ వారి కార్యాలయంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కేశవులు మాట్లాడారు తెలంగాణ విద్యుత్ వినియోగదారులకునాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రైతులకు, పరిశ్రమలకు, ఇతరత కార్యక్రమాలకు నిరంతరాయంగా ఆటంకాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. విద్యుత్ మండల సభ్యుడిగా రఘును నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి బ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ జనరల్ మరియు విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పి ధర్మరాజు, సంస్థ అధికార ప్రతినిధి శివాజీ గౌడ్, మేకల శ్రీహరి, మెట్టు మధు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మద్యం తాగి వాహనం నడిపేవారు తస్మాత్ జాగ్రత్త

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష

## పలువురికి జరిమనా కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

**నమస్తే హైదరాబాద్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు గురువారం రాత్రి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు..ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ నలుగురు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని శుక్రవారం కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ ముందు హాజరపరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన మరో ముగ్గురికి రూ.6000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు..మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులోహాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ -బిషప్ జయ ప్రకాష్

**నమస్తే హైదరాబాద్ :**. సత్తనపల్లి నియోజకవర్గం. నూతన కమిటీ. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ జయప్రకాష్ గంజికుంట వారి ఆధ్వర్యంలో. జిల్లా గౌరవ సలహాదారులు రెవ. బత్తుల ఆంద్రూస్ ( సంఘ కాపరి ) బేతేలు విక్టరీ చర్చిలో. జిల్లా వైస్ ప్రెసిడెంట్. రెవ.ఎ. యెహోషువ.అండ్.జనరల్ సెక్రెటరీ.రెవ. జి.ప్రకాష్. వీరి నేతృత్యములో. జిల్లా ట్రెజరర్. రెవ. బిషప్. ఎ. సువర్ణ రాజు అండ్. జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. %డ%.రాజుపాలెం మండల ప్రెసిడెంట్. రెవ. కె. మోజెస్ వీరి అధ్యక్షతలో. నూతన కమిటీ ఏర్పాటు ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంలో సేవకులకు. దేవుని వాక్యాన్ని దైవజనులు.బి. ఆంద్రూస్ ఆత్మాభిషేకముతో.బోధించారు. రెవ. గుర్రం విజయ్ కుమార్ రెవ. బిషప్ పేరం సుందరరా వు. రెవ. డా! ఆదూరి. మాణిక్యరావు. రెవ. కె. కిరణ్ కుమార్. జయరాజ్.రెవ. బి. పీటర్.గ్రీటింగ్స్ తెలియజేశారు. ఎన్నిక చేయబడిన కమిటీ. సత్తనపల్లి నియోజకవర్గ ప్రెసిడెంట్. రెవ. కోలా నెహెమ్యా. వైస్ ప్రెసిడెంట్. రెవ.( కొత్తూరు) ధనరాజు. టౌన్.ఆనర్ బుల్ ప్రెసిడెంట్. రెవ.( లూథరన్ చర్చి) స్వరూప్ కుమార్. టౌన్ ప్రెసిడెంట్. రెవ. బిషప్. కంతేటి రమేష్. వైస్ ప్రెసిడెంట్. రెవ. ( మరనాత చర్చి).బి.భాస్కర రావు. చీఫ్ అడ్వైజర్. రెవ. పౌలాస్. అడ్వైజర్. రెవ.బి. ఎమ్. పాల్. జనరల్ సెక్రటరీ.రెవ.వై. ప్రేమ సాగర్. జాయింట్ సెక్రెటరీ. సిహెచ్. యరోన్ పాల్. రూరల్ కమిటీ. ప్రెసిడెంట్. రెవ. ( బ్రిగబండ )ఎమ్. పాల్. వైస్ ప్రెసిడెంట్. రెవ.టి. దేవ సహాయం. కోఆర్డినేటర్. గోళ్ళ సంగీతరావు. యూత్ గాస్పల్ ప్రెసిడెంట్. వి. అహరోను. డైరెక్టర్. బి. సాల్మన్ రాజ్. ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడ్డారు. మరియు. జిల్లాలోని. పి. డి. పి. యఫ్.నియోజకవర్గాల ప్రెసిడెంట్లు మండలాల ప్రెసిడెంట్లు. దైవజనులు విస్తృతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిషప్ జయ ప్రకాష్ సేవకులను ఉద్దేశించి జిల్లాలోని సేవకులందరూ ఐక్యతగా పనిచేయాలి అందరిని కలుపుకోవాలని ఈ ఫెలోషిప్ ద్వారా పరిచర్య అభివృద్ధి చేసుకోవాలని ఎంతోమంది దైవజనులకు సహకారంగా ఉండాలని నిరంతరం నమ్మకంగా పనిచేయాలని కోరారు . మరియు.పెద్దలను గౌరవించి సన్మానించారు.

# కాబోయే తల్లులకు సూపర్ గుడ్‌న్యూస్.. బిగ్ అప్‌డేట్ ఇదిగో.



ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెంపు ఇప్పుడు ప్రభుత్వమే లక్ష్యంగా పెట్టుకుంది. పిల్లలు ఎందుకు కనలేరన్న చర్చలు ఏపీ రాజధానిలో మొదలయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటల్లో చెప్పాలంటే %-% "ఇంకా ఎక్కువ మంది పిల్లలు కనేవాళ్లే నిజమైన దేశభక్తులు." ఆ మాటలకి ఇప్పుడు సర్కారు దారులు వేసే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటి నుంచి ముగ్గురు లేదా అంతకన్నా ఎక్కువ మంది పిల్లలు కనేవారికి పలు రకాల ప్రయోజనాలు ఇవ్వాలనే పాలసీని రాష్ట్రం సిద్ధం చేస్తోంది. మొదటిగా %-% మూడో బిడ్డ పుట్టిన తల్లికి నగదు ప్రోత్సాహం ఇవ్వాలని చూస్తున్నారు. నాలుగో బిడ్డ పుడితే కూడా ఆస్తి పన్ను మినహాయింపు లాంటి అనేక ప్రోత్సాహకాలను కొనసాగించాలనేది యోచన.కొంతమందికి పిల్లలు పుట్టడంలో సమస్యలు ఉంటాయి. అలాంటి కుటుంబాల కోసం ప్రభుత్వమే ముందుకొస్తోంది. పిల్లలు పుట్టేలా చేసే ఐవీఎఫ్ చికిత్స చాలా ఖరీదైనది. ఒక్కసారి చికిత్సకు దాదాపు తొంభై వేల రూపాయలు ఖర్చవుతుంది. ఈ ఖర్చులో కనీసం కొంత భాగాన్ని ప్రభుత్వమే భరించాలన్నది ముసాయిదాలో ఉంది. ఇది ఎంతోమందికి ఉపయోగపడే నిర్ణయం. పిల్లల్ని చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదే. కానీ ఉద్యోగం చేస్తున్న తల్లులైతే పరిస్థితి మరింత కష్టంగా మారుతుంది. అందుకే వారికి 'వర్క్ ఫ్రమ్ హోం' సౌకర్యం ఇవ్వాలని, మాతృత్వ సెలవును ఆరు నెలల నుంచి ఏడాదికి పెంచాలని ప్రభుత్వం చూస్తోంది. ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లకూ ఇదే వర్తించాలన్నదే లక్ష్యం. పిల్లల సంరక్షణకు 'క్రెచ్‌లు' %-% ఉద్యోగమే అవకాశంగా..ఉద్యోగం చేస్తూ పిల్లల్ని చూసుకోవడం చాలామందికి కష్టంగా మారుతోంది. అందుకే ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ప్రైవేట్ సంస్థల్లోనూ పిల్లల సంరక్షణ కోసం చిన్న చిన్న కేంద్రాలు అంటే క్రెచ్‌లు ఏర్పాటు చేయాలన్న యోచన ఉంది. వాటిలో పనిచేసేవారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చూస్తోంది. ఇప్పుడు ప్రతి కుటుంబం ఒకరు లేదా ఇద్దరితోనే ఆగిపోతోంది. అంతకంటే ఎక్కువమంది పిల్లలు కనడమే కాదు, ఆలోచించడం లేదు. అందుకే రాష్ట్రంలో జనాభా పెరగడం కాదు, తగ్గిపోతున్నది. జనాభా పెరగకపోతే కొన్నేళ్లలో వృద్ధులే ఎక్కువైపోతారు. పని చేసే వయస్సున్న వారు తక్కువవుతారు. అప్పటికి ముందు ఆ సమస్యను ఎదుర్కోవాలనే ఉద్దేశంతోనే ఈ పాలసీ. పిల్లలే భవిష్యత్తు %-% ప్రభుత్వం సంకల్పం..
పిల్లల సంఖ్య పెరిగేలా చేయడమే ఈ పాలసీ ఉద్దేశ్యం. మూడో బిడ్డకు తలొగ్గేలా కాకుండా, గౌరవంతో మద్దతిచ్చేలా పాలసీ ఉండాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ఆ మేరకు కుటుంబ పోషణకు అవసరమైన మద్దతు ఇచ్చే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం బలంగా చేస్తుంది. అందుకోసమే ఇప్పుడు జనాభా నిర్వహణ డ్రాఫ్ట్ పాలసీని తయారు చేస్తుంది. అందులో ఈ అంశాలన్నింటినీ ప్రస్తావిస్తోంది. పిల్లలు అధికమైతే చదివించడం ఎలా? వారిని పెంచడం ఎలా.? వారిని పోషించడం ఎలా? అన్నది ప్రధానంగా అనేకమంది తల్లులు వ్యక్తం చేస్తున్న ఆవేదన. దానికి సొల్యూషన్‌గా పాలసీలో పరిష్కారం మార్గాన్ని చూపనుంది ప్రభుత్వం. అదే సమయంలో వర్కింగ్ ఉమెన్‌కి కావచ్చు, మిగతా పనిచేసే మహిళలకి ఇవ్వాల్సిన ప్రోత్సాహకాల పట్ల కూడా నిశితంగా పాలసీలో పేర్కొంటుంది ప్రభుత్వం. కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఆకర్షితులయ్యేలా, అర్థం చేసుకునేలా ఈ పాలసీ ఉండబోతుందన్నది ప్రభుత్వం చెప్తున్న మాట.

# సినిమా



## ఎన్నాళ్లకెన్నాళ్లకు.. తిరుమల శ్రీవారి సేవలో అలనాటి హీరోయిన్

పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? ఇప్పటితరానికి పెద్దగా తెలియకపోవచ్చు. కానీ 90వ దశకంలో హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిందీ అందాల తార. శ్రీలంక రాజధాని కొలంబోలో పుట్టి పెరిగిందీ అందాల తార. తెలుగుతో పాటు తమిళ్ సినిమాల్లోనూ హీరోయిన్ గా మెరిసింది. నటించింది తక్కువ సినిమాలే అయినా తన అందం, అభినయంతో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ వంటి స్టార్ హీరోలతో కూడా స్క్రీన్ షేర్ చేసుకుందీ అందాల తార. కేవలం సినిమాలే కాదు సీరియల్స్ బాగా చూసే వారికి కూడా ఈ ముద్దుగుమ్మ బాగా పరిచయమే. తెలుగులో పలు సూపర్ హిట్ సీరియల్స్ లో నటించి మెప్పించిందీ అందాల తార. ఇప్పటికీ కొన్ని తమిళ్ సీరియల్స్ లో రెగ్యులర్ గా కనిపిస్తోంది. తాజాగా ఈ సీనియర్ నటి శనివారం (జులై26) తిరుమలలో సందడి చేసింది. ఏడుకొండలవాడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంది. దీంతో ఆమెకు సంబంధించిన కొన్ని ఫొటోలు, వీడియోలు వైరలయ్యాయి. వీటిని చూసిన చాలా మంది ఆమెను గుర్తు పట్టలేకపోయారు? మరి మీరు గుర్తు పట్టారా? తను మరెవరో కాదు సింధూర పువ్వు హీరోయిన్ నిరోషా.తెలుగులో సింధూర పువ్వు, నారీ నారీ నడుమ మురారి, కొబ్బరి బొండాం, స్టూవర్టుపురం పోలీస్ స్టేషన్, ముద్దుల మావయ్య, అత్తింట్లో అద్దె మొగుడు, ముగ్గురు అత్తల ముద్దుల అల్లుడు, డిటెక్టివ్ నారద, వన్ బై టూ, పచ్చని సంసారం, భలే ఖైదీలు తదితర సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది నిరోషా. అలాగే కొన్ని తమిళ్, మలయాళం సినిమాల్లోనూ నటించింది. అలాగే సీరియల్స్ విషయానికి వస్తే.. సుడి గుండాలు, ఇది కథ కాదు, మావిడాకులు, జనని, మనసా కవ్వించకే, కథ కాని కథ, దేవతలరా దీవించండి తదితర ధారావాహికలతో బుల్లితెర ఆడియెన్స్ కు చేరువైంది.





## ప్రతి రోజూ జీడిపప్పు తింటున్నారా..? ఎన్ని తింటే ఆరోగ్యానికి మంచిదో తెలుసా..?

డ్రై ఫ్రూట్స్ లో జీడిపప్పు చాలా ప్రత్యేకమైనది. దీనికి బోలెడంత రుచి ఉంటుంది. చాలా వంటకాల్లో దీన్ని వాడతారు. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ దీన్ని చాలా ఇష్టపడతారు. జీడిపప్పు ఆరోగ్యానికి ఎంతో మంచిది. కానీ రోజూ ఎంత తినాలో, ఎన్ని తింటే శరీరానికి మంచి జరుగుతుందో చాలా మందికి తెలియకపోవచ్చు. ఇతర నట్స్ తో పోలిస్తే జీడిపప్పుకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. హల్వా, పాయసం, స్వీట్స్, బిర్యానీ, పులావ్ లాంటి వాటిలో దీన్ని తరచూ వాడుతాం. అయితే దీన్ని ఎక్కువగా తినడం మంచిదేనా..? ఎంత తినాలి..? అనే ప్రశ్నలు చాలా మందిలో ఉంటాయి.

నిజం చెప్పాలంటే జీడిపప్పులో మంచి కొవ్వులు ఉంటాయి. అంతే కాదు దీని ద్వారా ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, కాపర్, విటమిన్ %దీ%2, జింక్, ఫైబర్ లాంటి శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. ఇవన్నీ శక్తినిచ్చేవి కావడం వల్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

అయితే దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరానికి హానికరంగా మారే అవకాశమూ ఉంది. సరైన మోతాదులో తీసుకుంటేనే ఉపయోగపడుతుంది. సాధారణంగా రోజుకు 5 నుంచి 10 జీడిపప్పులు తినడమే సరిపోతుంది. కొవ్వులు ప్రోటీన్ ఎక్కువ అవసరమైన వాళ్ళు 15 నుంచి 30 వరకు కూడా తీసుకోవచ్చు. కానీ బరువు పెరుగుతారనే ఆలోచన ఉంటే డైటీషియన్ సలహా తీసుకున్న తర్వాతే తినాలి.

కొంతమంది రోజుకు 30కి పైగా జీడిపప్పులు తింటుంటారు. కానీ అంతగా తినడం అందరికీ మంచిది కాదు. మీరు ఆటలలో పాల్గొనేవారైనా.. బాడీ బిల్డర్ అయినా.. జీడిపప్పులు అధికంగా తినేటప్పుడు జాగ్రత్త అవసరం. ఎందుకంటే అటువంటి వ్యక్తుల శరీరంలో మెటబాలిజం వేగంగా జరుగుతుంది.

అంటే వాళ్ల శరీరం తిన్న ఆహారాన్ని త్వరగా శక్తిగా మార్చేస్తుంది. దాంతో వారు ఎక్కువ శక్తిని తక్కువ సమయంలో ఖర్చు చేయగలుగుతారు. కానీ సాధారణ జీవనశైలిలో ఉన్నవారు అంత శక్తిని ఖర్చు చేయలేరు కాబట్టి ఎక్కువ జీడిపప్పులు తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

కానీ సాధారణ జీవనశైలిలో ఉన్నవారు ఎక్కువగా జీడిపప్పు తింటే బరువు పెరగడం మొదలవుతుంది. ఇందులో ఎక్కువగా కొవ్వులు, క్యాలరీలు ఉండటం వల్ల ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఒత్తిడి, అలర్జీలు, కడుపునొప్పులు, వాంతులు, అలసట, వాపులు లాంటి సమస్యలు రావొచ్చు.

అందుకే జీడిపప్పు తినేటప్పుడు మీ ఆరోగ్య పరిస్థితిని చూసి.. సరైన పరిమితిలోనే తీసుకోవడం మంచిది. మితంగా తీసుకుంటేనే జీడిపప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



## నీటిని మరిగిస్తే బ్యాక్టీరియా చనిపోతుందా..?

నీరు మన జీవితానికి చాలా అవసరం.. కానీ కొన్నిసార్లు అందులో హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు ఉండవచ్చు. ఈ సూక్ష్మక్రిములు మురికి నీరు, పైపులైన్ లీకేజీ లేదా అపరిశుభ్రమైన నిల్వ కారణంగా వృద్ధి చెందుతాయి. బ్యాక్టీరియా కలిగిన నీటిని తాగడం వల్ల విరేచనాలు, టైఫాయిడ్, కలరా, ఫుడ్ పాయిజనింగ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలాంటి నీటిని ఎక్కువసేపు తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలహీనపడి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు వస్తాయి. దీని ప్రభావం పిల్లలు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో మరింత ప్రమాదకరంగా ఉంటుంది. అందువల్ల, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శుభ్రమైన, సురక్షితమైన నీటిని తాగడం చాలా ముఖ్యం.. శుభ్రమైన నీరు తాగడం వల్ల మన మొత్తం ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. స్వచ్ఛమైన నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేటెడ్ గా, ప్రకాశవంతంగా ఉంచుతుంది.. ఇంకా శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. శుభ్రమైన నీరు తాగడం వల్ల మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. మూత్ర సంక్రమణ వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనితో పాటు, ఇది శక్తి స్థాయిలను నిర్వహిస్తుంది.. ఇది రోజువారీ పనిలో సహాయపడుతుంది. శరీరానికి బ్యాక్టీరియా లేని నీరు అందినప్పుడు.. రోగనిరోధక శక్తి బలంగా మారుతుంది.. వ్యాధులను నివారిస్తుంది. కాబట్టి, ఎల్లప్పుడూ శుభ్రమైన, సురక్షితమైన నీటిని తాగడం అలవాటు చేసుకోవాలి.

## 114 బంతుల్లో డబుల్ సెంచరీ.. వరుసగా 5 సెంచరీలు.



మాంచెస్టర్ టెస్ట్‌లో రిషబ్ పంత్ కాలికి గాయం కావడంతో, ఈ సిరీస్‌లో ఇకపై పాల్గొనలేడు. అతని స్థానంలో ఇషాన్ కిషన్‌ను ఎంపిక చేయాలనే చర్చ జరిగింది. కానీ. ఇప్పుడు అతని స్థానంలో తమిళనాడు వికెట్ కీపర్‌కు ఈ అవకాశం లభించింది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత జట్టుకు గాయాల బెడద వెంటాడుతోంది. మాంచెస్టర్‌లో జరుగుతున్న నాలుగో టెస్టులో రిషబ్ పంత్‌కు కాలికి గాయం కావడంతో, చివరి టెస్టుకు అతని స్థానంలో తమిళనాడు వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ఎన్. జగదీశన్‌ను ఎంపిక చేశారు. ఇది జగదీశన్‌కు భారత టెస్ట్ జట్టులోకి తొలి పిలుపు కావడం విశేషం.

పంత్ గాయం, జట్టుకు ఎదురుదెబ్బ..

నాలుగో టెస్టు మొదటి రోజున బ్యాటింగ్ చేస్తున్నప్పుడు క్రిస్ వోక్స్ వేసిన బంతి తగిలి పంత్ కాలికి గాయమైంది. తీవ్ర నొప్పి ఉన్నప్పటికీ, పంత్ రెండో రోజున బ్యాటింగ్‌కు దిగి అర్ధ సెంచరీ సాధించి తన పోరాట పటిమను చాటాడు. అయితే, గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో, అతను ఈ మ్యాచ్‌లో వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో ధ్రువ్ జురెల్ కీపింగ్ చేశాడు. స్కానింగ్‌లో పంత్‌కు కాలి బొటనవేలుకు ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దీంతో అతను మిగిలిన సిరీస్‌కు దూరం కానున్నాడు.

భారత జట్టు వైస్ కెప్టెన్, కీలక వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ అయిన పంత్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటు. అతను సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు, మూడు అర్ధ సెంచరీలు చేసి భారత బ్యాటింగ్‌కు వెన్నెముకగా నిలిచాడు. ఇషాన్ కిషన్ కూడా చీలమండ గాయం కారణంగా అందుబాటులో లేకపోవడంతో, సెలెక్టర్లు ఎన్. జగదీశన్ వైపు మొగ్గు చూపారు.

జగదీశన్‌కు అద్భుత అవకాశం..

29 ఏళ్ల ఎన్. జగదీశన్ దేశీయ క్రికెట్‌లో తమిళనాడు తరపున నిలకడగా రాణిస్తున్న వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అతని రికార్డు ఆకట్టుకుంటుంది.

ఫస్ట్-క్లాస్ క్రికెట్: 52 మ్యాచ్‌లలో 47.50 సగటుతో 3,373 పరుగులు.

సెంచరీలు: 10

అర్ధ సెంచరీలు: 14

గత రంజీ ట్రోఫీ సీజన్‌లో, జగదీశన్ తమిళనాడు తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఎనిమిది మ్యాచ్‌లలో 56.16 సగటుతో 674 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఐదు అర్ధ సెంచరీలు ఉన్నాయి. వికెట్ కీపర్‌లలో విదర్భకు చెందిన అక్షయ్ వడ్కర్ మాత్రమే అతనికంటే ఎక్కువ పరుగులు చేశాడు.

జగదీశన్‌కు భారత జట్టులోకి ఈ పిలుపు అకస్మాత్తుగా రాలేదని, గత రెండు-మూడు సంవత్సరాలుగా అతను "టార్గెటెడ్ ప్లేయర్స్ లిస్ట్"లో ఉన్నాడని స్వయంగా తెలిపాడు. %చీజాూ%లో ఇతర టాప్ వికెట్ కీపర్లతో కలిసి శిక్షణ పొందానని, అంతర్జాతీయ అవకాశాల కోసం తాను సిద్ధంగా ఉన్నానని చెప్పాడు. ధ్రువ్ జురెల్ జట్టులో ఉన్నప్పటికీ, జగదీశన్‌కు అంతర్జాతీయ టెస్ట్ అరంగేట్రం చేసే అవకాశం వస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.

రిషబ్ పంత్‌కు గాయం కావడం భారత జట్టుకు ఒక నష్టం అయినప్పటికీ, ఎన్. జగదీశన్‌కు ఇది ఒక పెద్ద అవకాశం. దేశీయ క్రికెట్‌లో తన నిలకడైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించిన జగదీశన్, ఈ అవకాశాన్ని ఎలా సద్వినియోగం చేసుకుంటాడో చూడాలి. భారత జట్టు ఇంగ్లాండ్‌తో చివరి టెస్టులో ఎలా రాణిస్తుందో వేచి చూడాలి.

## ఆసియా కప్‌లో టీమిండియా షెడ్యూల్ ఇదే.. భారత్, పాక్ మ్యాచ్ ఎప్పుడంటే..?

క్రికెట్ అభిమానుల ఎదురుచూపులకు తెరపడింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ (పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్) 2025 ఆసియా కప్ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి సెప్టెంబర్ 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) లో జరగనుంది. మొత్తం 8 దేశాలు పాల్గొనే ఈ టీ20 ఫార్మాట్ టోర్నీలో భారత జట్టు మ్యాచ్‌లు ఎప్పుడు, ఎవరితో ఆడతాయో తెలుసుకుందాం..

యూఏఈలో ఆసియా కప్: ఆతిథ్యం భారత్‌దే..!

ఆసియా కప్ 2025కు అధికారికంగా భారత్ ఆతిథ్యమిస్తున్నప్పటికీ, భారత, పాకిస్థాన్‌ల మధ్య కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా మ్యాచ్‌లను తటస్థ వేదిక అయిన యూఏఈకి తరలించారు. దుబాయ్, అబుధాబి నగరాల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం 19 మ్యాచ్‌లు ఆడనున్నారు.

భారత జట్టు మ్యాచ్‌ల వివరాలు (గ్రూప్ స్టేజ్):

మోహ్సిన్ నఖ్వీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, భారత జట్టు గ్రూప్ ఏలో ఉంది. ఈ గ్రూప్‌లో భారత్‌తో పాటు పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ జట్లు ఉన్నాయి.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..